# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 503 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, శుక్రవారం.31.10.2025 పేజీలు : 6 వెల : రూ.4










## నవంబర్ 1, 2 తేదీల్లో గ్రాండ్‌గా జరగబోతున్న సినిమాటికా ఎక్స్‌పో 2025



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 30 సినిమా అనేది ఒక కల. ఆ కలను సాకారం చేసేది సాంకేతికత, సృజనాత్మకత, మరియు కొత్త ఆవిష్కరణలు. అదే దిశలో సినిమాటికా ఎక్స్పో 2025 సినిమా భవిష్యత్తుకి వేదికగా ముందుకు సాగుతోంది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని నవోటెల్ హెచ్ ఐ సి సి.లో నవంబర్ 1-2 తేదీలలో జరిగే ఈ " సినిమాటికా ఎక్స్పో 2025" ద్వారా ప్రపంచ సినిమా దిశగా మన అడుగులు వేస్తున్నాం. తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణమైన ఈ ఎక్స్పోను నేను, మరియు 'సినిక క్రియేటర్స్ కౌన్సిల్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో, IndiaJoy సహకారంతో నిర్వహిస్తున్నాము. ఈ 3వ ఎడిషన్‌లో ఫుజిఫిల్మ్ వంటి ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటున్నాయి. సినిమాటోగ్రఫీ, వి. ఎఫ్.ఎక్స్ వర్చువల్ ప్రొడక్షన్, ఏ.ఐ ఫిల్మ్‌మేకింగ్ వంటి ఆధునిక సాంకేతికతలపై మాస్టర్ క్లాసులు, వర్క్‌షాప్‌లు మరియు నెట్‌వర్కింగ్ సెషన్లు జరగనున్నాయి. ఈ సంవత్సరం మా థీమ్ ఇది కేవలం నినాదం కాదు, భారతీయ సినిమాను గ్లోబల్ వేదికపై నిలబెట్టే మా దృక్పథం. 2023లో ఇండియాలో తొలిసారి ఫిల్మ్‌టెక్ ఎక్స్పోగా "సినిమా టికా" గుర్తింపు పొందింది. 2024లో వర్చువల్ ప్రొడక్షన్ మరియు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసి కొత్త దిశలో అడుగేసింది2025లోమన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పిలుపు మేరకు "హాలీవుడ్ టు హైదరాబాద్" కాన్సెప్ట్‌తో భారతీయ సినిమాను అంతర్జాతీయ స్థాయిలోకి తీసుకెళ్లే కొత్త మైలురాయిగా ఈ ఎడిషన్ నిలుస్తుంది. సినిమా, టెక్నాలజీ, ఆర్ట్, మరియు కల్చర్‌లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారత సినిమా పరిశ్రమలో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకంగా నిలవడం మా లక్ష్యం. ఈ నినాదం కేవలం మాట కాదు, మన దిశను నిర్వచించే దారి. ఇది ఒక ఎక్స్పో కాదు. ఇది మన సినిమా భవిష్యత్తు కోసం మన సమిష్టి కృషి అవసరం. హైదరాబాద్ నుంచి హాలీవుడ్ దాకా, మన సృజనాత్మకతకు గ్లోబల్ వేదికగా నిలిచే ఈ ప్రయాణంలో ప్రతి సినీ ప్రొఫెషనల్, ప్రతి టెక్నీషియన్ భాగస్వామి కావాలి.

## ప్రపంచ వ్యాప్తంగా దేశ కీర్తిని చాటి చెప్పిన క్రీడాకారుల్లో అజారుద్దీన్ ఒకరు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

దేశ క్రికెట్ జట్టుకు సుదీర్ఘ కాలం కెప్టెన్ గా వ్యవహరించిన అజారుద్దీన్ దేశానికి ఎంతో సేవ చేశారు. మహమ్మద్ అజారుద్దీన్ ని మంత్రి వర్గంలోకి తీసుకోకుండా బీజేపీ కుట్రలు చేస్తోంది. విఖ్యాత క్రీడాకారుడికి అవకాశం అందిస్తుంటే బీజేపీ అడ్డుకుంటోంది. అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి....

## భారీ వరదలుకేంద్రం జాతీయ విపత్తుగా పరిగణించాలి పొన్నం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

తెలంగాణ : రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలతో పంటలకు అపారమైన నష్టం వాటిల్లిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రం దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి సాయం అందించాలని కోరారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి మాట్లాడారు. పంట నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక రూపొందిస్తుందని, అవసరమైన సాయం అందజేస్తుందన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి బీజేపీ నేతలు పరిస్థితిని కేంద్రానికి వివరించాలని కోరారు.


నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





# దేశం మొత్తం చూపు ఏపీ వైపు

## తుపాను ప్రభావం గురించి, ఆంధ్రప్రదేశ్







**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

పదుల సంఖ్యలో ఎంపీలు,ఎమ్మెల్యేలు, వందల సంఖ్యలో పోలీసులు,అధికారులు, కలెక్టర్లు,ఇలా ప్రతీ ఒక్కరు పని చేయడంతో భారీ తుపాన్ నుండీ రక్షింప బడ్డ ఏపీ. సోషల్ మీడియాలో ఏపీ ప్రభుత్వం పై ప్రశంసలు వెల్లువ. ఏకంగా 12 గంటలు సీఎం చంద్రబాబు నిరంతరాయంగా పని చేయడంతో భారీ నష్టం నుండీ బయట పడ్డ ఏపీ. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ " (RTGS) అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు యొక్క భారతీయ ఇ-గవర్నెన్స్ చొరవ.రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ " నిరంతరాయంగా పర్యవేక్షిస్తూ అధికారులకు అనుగుణంగా అందుబాటులోకి. శభాష్ సీఎం సార్, గ్రేట్ గవర్నమెంట్ అంటూ సోషియల్ మీడియాలో వైరల్ పోస్టులు. కాకినాడలో ఏ పార్టీకి సంబంధం లేని ఒక యూట్యూబ్ వ్లాగర్ తీసిన వీడియోలు ఇవి.

## 2 గంటల పనికి 2.60 లక్షల వాలంటీర్లను పెట్టారు సిబిఎన్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ల విషయంలో సీఎం చంద్రబాబు గురువారం సంచలన వ్యాఖ్యలు చేశారు. పెన్షన్లు ఇవ్వడానికి గత ప్రభుత్వ హయాంలో 2.60 లక్షల వాలంటీర్లను పెట్టారని వ్యాఖ్యానించారు. అది కేవలం రెండు గంటల పని అని పేర్కొన్నారు. ఇప్పుడు 1.65 లక్షల మంది ఉద్యోగులతో 3 గంటల్లో పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా 2023 ఆగస్టుతోనే గ్రామ, వార్డు వాలంటీర్ల గడువు ముగిసిందని గతంలో కూటమి మంత్రులు పేర్కొన్నారు






## కృష్ణా జిల్లా కోడూరులో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటన.



కృష్ణాజిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 30 కోడూరు మండలం ఇస్మాయిల్ బేగ్ పేటలో వరి పంటను పరిశీలించిన పవన్ కల్యాణ్. రైతులతో మాట్లాడి దెబ్బతిన్న వరి పంట నష్టం వివరాలు తెలుసుకున్న పవన్ కల్యాణ్.




## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875


# రాష్ట్రంలో బోధన ఫీజులపై ప్రభుత్వ విజిలెన్స్ విచారణ
# హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు విద్యార్థి సంఘాలు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కొన్ని విద్యాసంస్థలు అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నిధులను తప్పుగా వినియోగిస్తున్నాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.. అన్ని విద్యాసంస్థలు, కళాశాలల్లో తనిఖీలు నిర్వహించి నివేదిక అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. బోధన ఫీజులు, ఉపకార వేతకాల మంజూరులో అక్రమాలు, ఫిర్యాదులపై ప్రభుత్వ ఏజెన్సీలు ఇటీవల నమూనా తనిఖీలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో అక్రమాలు ఉన్నట్లు గుర్తించాయి. ప్రాథమిక తనిఖీ నివేదిక ప్రకారం బోధన ఫీజులు, ఉపకార వేతనాల పరిధిలోకి వచ్చే బీఈడీ, డీఈడీ సహా అన్ని కళాశాలల్లో తనిఖీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు విజిలెన్స్ డీజీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ తనిఖీల కోసం పోలీసు, సీఐడీ, ఏసీబీ, ఇంటెలిజెన్స్?, పోలీసు కమిషనరేట్ల సహాయం తీసుకోవాలని స్పష్టం చేసింది.

ఈ అంశాలపై విచారణ :

అనుమతులు పొందిన కళాశాలలు నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయా? లేదా?

విద్యార్థులు నిబంధనలకు లోబడి ప్రవేశాలు పొందుతున్నారా?

అర్హులు ఉపకార వేతనాలు తీసుకుంటున్నారా?

కళాశాలల్లో కోర్సుల ఆధారంగా అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది సరిగ్గా పనిచేస్తున్నారా?

విద్యార్థులకు సరైన విద్యను అందించేందుకు వీలుగా కళాశాలల్లో సరైన తరగతి గదులు, ఫర్నీచర్, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు ఉన్నాయా?

విద్యార్థులకు ఎకడమిక్‌లో కనీస హాజరు, పరీక్ష ఫలితాలను పరిగణనలోకి తీసుకుని బోధన ఫీజులు మంజూరవుతున్నాయా?

అనే విషయాలను పరిశీలించనున్నారు. అలాగే ఈ తనిఖీల్లో భాగంగా ఇంకా ఏమైనా అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు ఉంటే తదుపరి విచారణ చేయవచ్చని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై మంత్రి ఆగ్రహం :

విద్యార్థుల ఫీజు రీయంబర్స్? మెంట్స్?పై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయలు అడిగితే కాలేజీలపై విజిలెన్స్ తనిఖీలు చేయించడంపై, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, సిబ్బంది ధైర్యంగా పోరాడాలి అని సూచించారు. ఆరు గ్యారంటీలు ఇస్తామని చెప్పి ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం చేయాలి? అని ప్రశ్నించారు. అలాగే మాట తప్పిన కాంగ్రెస్ నేతలపై విజిలెన్స్ దాడులు చేస్తారా?, ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో 15 లక్షల మంది విద్యార్థులు అల్లాడుతున్నా చలనం లేదా అని ఆగ్రహించారు. నాలుగేళ్లుగా ఫీజు బకాయిలు చెల్లించకపోతే విద్యా సంస్థలు నడిచేదెలా అని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. అధ్యాపకులకు జీతభత్యాలు, అద్దె, మెయింటెనెన్స్? ఛార్జీలు చెల్లించేదెలా? అని బండి సంజయ్? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇక సర్టిఫికెట్లు రాక, ఉద్యోగాల్లో చేరలేక, ఉన్నత చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు



రీయంబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తున్నారంటూ కేంద్రమంత్రి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. నవంబరు 3 నుంచి ఆ కళాశాలలు బంద్? : ఫీజు రీయింబర్స్?మెంట్? బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్? చేస్తూ రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కాలేజీలతో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు నవంబరు 3 నుంచి బంద్ చేయనున్నాయని తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు తెలిపారు. రూ.1,200 కోట్ల బకాయిలను దీపావళిలోపు చెల్లిస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.300 కోట్లు మాత్రమే విడుదల చేశారన్నారు. దీంతో కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమని స్పష్టం చేశారు.

## మక్తల్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలు బంద్ విజయవంతం




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ను మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలనీ మరియు ఫీజుల పేరుతో విద్యార్థుల జీవితాలతో చలగాట మాడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే యం.మహేందర్ ఈరోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మక్తల్ మండల కేంద్రములోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలు బంద్ చేయడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే యం మహేందర్ నియోజకవర్గం నాయకులు లోకేశ్,రూప, మండల నాయకులు రాకేశ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8150 కోట్ల రూపాయలు వెంటనే విద్యార్థుల ఖాతాల్లో జమ చేయాలని ఈరోజు పట్టణంలో ఉన్న ఇంటర్ , డిగ్రీ కాలేజీలను బందు చేయడం జరిగింది ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు వివిధ ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఆయా విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నాయని అందుకే ప్రభుత్వం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థులను అడ్మిషన్స్ టీసీ బోనఫైడ్, మార్క్స్ మెమో ల పేరుతో గానీ ఫీజ్ ల పేరుతో భయ భ్రాంతులకు గురి చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ముట్టడికి గానీ చలో మంత్రి ఇళ్లను ముట్టడించటానికీ కూడా వెనుకాడబోమని హెచ్చరిసస్తూ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేశ్,రూప, రాకేష్,నిఖిల,తనూష, నవీన్ డిగ్రీ జూనియర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆకలి తీర్చిన అంగన్వాడీలు అభినందించిన మంత్రి సీతక్క





**హనుమకొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

హన్మకొండలోని సమ్మయ్యనగర్, అమరావతినగర్, టీవీ టవర్ ప్రాంతాలు ఇటీవల వరదలతో తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ పరిస్థితుల్లో వరద ప్రభావిత ప్రాంతాల నుండి రక్షించబడిన చిన్నారుల ఆకలి తీర్చడానికి అంగన్వాడీ సిబ్బంది విశేష సేవలు అందించారు. పిల్లల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని, అంగన్వాడీ టీచర్లు మరియు హెల్పర్లు వేడిగా వండిన బాలమృతం ను చిన్నారులకు అందించారు. మంగళవారం నాడు అంగన్వాడి కేంద్రాలకు సెలవులు ప్రకటించినా..అంగన్వాడి సిబ్బంది విధుల్లోనే ఉండి వరద ప్రభావిత ప్రాంతాల్లో నీ చిన్నారుల బాగోగులు చూసుకున్నారు. స్వయంగా బాలామృతం వండి వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకుని వేడివేడి బాలామృతాన్ని వడ్డించారు. సిబ్బంది తీసుకున్న ఈ మానవతా దృక్పథంతో కూడిన చొరవను మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అభినందించారు. "అవసర సమయంలో ప్రజల కోసం అంగన్వాడీలు నిలబడటం,

చిన్నారుల ఆకలి తీర్చడం గొప్ప సేవ" అని మంత్రి సీతక్క ప్రశంసించారు.అంగన్వాడీ వ్యవస్థ సామాజిక సేవలో ఒక కాంతి దీపంలా నిలుస్తుందని పేర్కొన్నారు. మొంథా తుఫాను నేపథ్యంలో కూడా అంగన్వాడీ సిబ్బంది చూపుతున్న నిబద్ధత, సేవా భావం పట్ల మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, డైరెక్టర్ శ్రీమతి శృతి ఓజా కూడా అభినందనలు తెలియజేశారు.

## మైనర్ బాలిక ను అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి జీవిత ఖైదు జైలు శిక్ష మరియు 2500/- జరిమానా



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వై.ఎస్.ఆర్ కడప జిల్లా.. POCSO కోర్టు ఇంచార్జ్ జడ్జి, 3rd ADJ జడ్జి గా" S. ప్రవీణ్ కుమార్ గారు తీర్పు

కేసు వివరాలు: ప్రొద్దుటూర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, క్రైమ్ నంబర్: 621/2018, సెక్షన్లు: 376 (2)(n), 214, 506 r/w 34 IPC and Sec 5(i)(ii)(1) r/w 6 of POCSO Act -2012

ఎస్.సి.పోక్సో నెం. 138/2022 , POCSO court, ఇంచార్జ్ జడ్జి, 3rd ADJ కోర్టు గౌరవ ఎస్. ప్రవీణ్ కుమార్ జడ్జి గారు మంగళవారం తీర్పు ఇచ్చారు.

ముద్దాయి వివరాలు:-

షేక్ సున్నంబట్టి జలాలుద్దీన్ ఏజలాల్, వయసు-62 సంవత్సరాలు, తండ్రి, షేక్ సున్నంబట్టి సత్తార్, డోర్ నెంబర్ 17/485- 1, నడిమి పల్లి, ప్రొద్దుటూరు టౌన్, YSR కడప జిల్లా.

సంక్షిప్త వివరణ: ఈ ఘటన 03-10-2018 వ తేదీన ముద్దాయిలు, 16 సంవత్సరాల మైనరు బాలికను మభ్యపెట్టి అత్యాచారం చేసినందున బాలిక గర్భవతి అయి ఒక ఆడబిడ్డ పుట్టినందున మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు , SI నారాయణ యాదవ్ గారు కేసు నమోదు చేయగా, DSP కొల్లి .శ్రీనివాసరావుగారు మరియు లోసారి .సుధాకర్ గారు విచారణ చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు.

## వసతి గృహాల విద్యార్థులు ఆర్థిక కష్టాల్లో ప్రభుత్వం వెంటనే స్పందించాలి! తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఖమ్మం టౌన్/ ఈ రోజు నగరంలో కొన్ని వసతి గృహాలు తిరిగి విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాబట్టి విద్యార్థులు సోప్ మనీ రాక చాలా ఇబ్బంది పడుతున్నారు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల విద్యార్థులకు మార్చి నెల నుండి సోప్ మనీ, డైట్ చార్జీలు ఒక్క రూపాయి కూడా అందలేదు...

## నష్టపరిహారం నివేదికలు సిద్ధం చేయాలి

చిత్తూరు : నవంబర్ 5వ తేదీ లోపు మొంథా తుఫాను నష్టపరిహారం నివేదికలు సిద్ధం చేయాలిజిల్లా కలెక్టర్ సుమిత్ కమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సమయంలో స్థానిక కలెక్టరేట్ నుండి తన చాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను నష్ట గణన ప్రక్రియ అంశంపై జిల్లాలోని అధికారులతో టెల్ కన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సంబంధిత రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలన జరిపి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నవంబర్ 5వ తేదీ లోపు నివేదికల సిద్ధం చేసినచో ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి నిధులు మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ శాఖ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ, ఉద్యానవని శాఖ అధికారులు సమగ్ర రిపోర్ట్ డిఆర్ఓకి అందజేయాలని ఆదేశించారు. జిల్లా నిధుల నుండి కూడా మొంథా తుఫాను బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు.

## మెంథూ తుఫాన్ ప్రభావం కారణంగా కేబేజీ పంటపొలాలు తీవ్రంగా నష్టపోయిన రైతులు

పార్వతీపురం జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 30 అధికారులు నాయుకులు వెళ్ళి పంట పొలాలు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా నాయుకులు మాట్లాడుతూ మీయొక్క నష్టపోయిన కేబేజి భూముల నష్టం గురుంచి స్థానిక నియోజకవర్గం మన శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, దృష్టిలో పెడతామని కచ్చితంగా మీకు జరిగిన నష్టాన్నికి మన ఎమ్మెల్యే, జయకృష్ణ న్యాయం చేస్తారు. అని ఈ సందర్భంగా నష్టపోయిన రైతులకు వివరించిన వీరఘట్టం మండల కూటమి నాయుకులు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల టీడీపీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్ భాస్కర్, టౌన్ టీడీపీ అధ్యక్షులు జావి లక్ష్మినారాయణ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు బళ్లా హరిబాబు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ, మాజీ సోసైటీ చైర్మన్, గొర్లి గౌరు నాయుడు, నీటి





సంగం అధ్యక్షులు చింత ఉమా మహేశ్వర్ రావు, టౌన్ కూటమి నాయుకులు చూక్క శ్రీనివాస్, బగ్గాపు దావీద్, మరియు మండల కూటమి నాయుకులు రైతులు అధికారులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతి



**నల్గొండ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

తెలంగాణ నల్గొండ జిల్లా చాంలేడు గ్రామానికి చెందిన చిలువేరు నవీన్, దామెర గ్రామానికి చెందిన అనూష (22) ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వివాహం జరిగిన 14 రోజులకే, బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్రంపోడు సమీపంలో మరో వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అనూష వంతెనపై నుంచి వాగులో పడి మృతి చెందగా, నవీన్ తలకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదాఛాయలు అలుముకున్నాయి.

## ఎదురెదురుగా ఢీకొన్న ఆర్టీసీ బస్సులు

పుంగనూరు (చిత్తూరు జిల్లా) : పుంగనూరు గూడూరు పల్లె వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటన మంగళవారం చిత్తూరు జిల్లాలో జరిగింది. ఈ ప్రమాదంలో పదిమంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయపడిన ప్రయాణికులను 108 ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఉడా చైర్మన్

కుప్పం,కుప్పం మండలం నూలుకుంట పంచాయతీ సచివాలయాన్ని పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజా సమస్యలు తోపాటు పారిశుధ్యం పై సమీక్షించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రతి సచివాలయ పరిధిలోను ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడంతోపాటు గ్రామాల సమగ్ర అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన సూచించారు.

# ఉట్కూరు లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలి.

## సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.కృష్ణ–వికారాబాద్ నూతన రైల్వే లైన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఉట్కూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ కోరారు.గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైల్వే లైన్ కల నిజమవుతుండడంతో సంతోషం వ్యక్తం చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైల్వే లైన్ వేగవంతం చేయడంలో భాగంగా భూ సేకరణ నిమిత్తమై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 438 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అయితే ఈ రైల్వే లైన్ లో ఉట్కూరు పేరు డిపిఆర్ లో లేకపోవడం విచారించదగ్గ విషయం అన్నారు.డీపీఆర్ లో కేవలం కృష్ణ, మక్తల్,నారాయణపేట, దామరగిద్ద, బాలంపేట, దౌల్తాబాద్, కొడంగల్,పరిగి, వికారాబాద్ పేర్లు మాత్రమే ఉన్నాయని,ఉట్కూరు మండలంలోని వివిధ గ్రామాల మీదుగా రైలు ప్రయాణం చేసే విధంగా తాజాగా కొత్త రైల్వే మార్గానికి తుది సర్వేలు పూర్తి చేశారని,సాంకేతిక,ఆర్థిక అంశాలపై అధికారులు సమగ్ర ప్రాజెక్టు డీపీఆర్ ను కూడా సిద్ధం చేసి రైల్వే బోర్డుకు అందించారని తెలిపారు. మొత్తం 122 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ నిర్మాణంలో ఉట్కూరు పేరు లేకపోవడం ఆందోళన చెందాల్సిన విషయం అన్నారు. తక్షణమే ఎంపీ డీకే అరుణ మరియు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని మహేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాజా గౌడ్,కే.బి ఆంజనేయులు తదితరు పాల్గొన్నారు.


# పోలీసు అమరవీరులకు రాంపల్లి క్రాస్ రోడ్ లో ఘన నివాళి






నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం అక్టోబర్ 30 ప్రజలకు సేవ చేస్తూ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ, రాంపల్లిలోని పంచ జన్య జూనియర్ కళాశాలలో బుధవారం పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12:30 గంటల నుంచి 1:30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు. తరువాత రాంపల్లి ఎక్స్ రోడ్లలో ఫుట్ ర్యాలీ, మానవహారం నిర్వహించి ట్రాఫిక్ నియమాలను పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ శివశంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "పోలీసు సేవ అంటే ప్రజల రక్షణ, బాధ్యత, క్రమశిక్షణకు ప్రతీక. యువతలో సేవా భావం పెంపొందాలి" అని పిలుపునిచ్చారు. ఆయన రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. జవహర్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐలు జోజి, ఇంద్రారెడ్డి, ఏఎస్‌ఐ అంజయ్యతో పాటు పోలీసులు, బోధకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

# భగవద్గీత వల్ల మన బతుకులు బాగు పల్లె



సత్యసాయి జిల్లా,మడకశిర నివాస్ న్యూస్ అక్టోబర్ 30

భగవద్గీత జీవితాలను మార్చలేదు." ఎంఎస్ రాజు, ఎమ్మెల్యే మరియు టిటిడి బోర్డు సభ్యుడు. భగవద్గీత బతుకును బాగు చేయదు. మడకశిర శాసనసభ్యుడు ఎంఎస్ రాజు వివాదాస్పద వ్యాఖ్యలు, ఆలస్యంగా వెలుగులోకి. యావత్ హిందూ సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలి విశ్వహిందూ పరిషత్ , తెలుగుదేశం పార్టీ నుంచి అనంతపురం జిల్లా మడకశిర ఎమ్మెల్యే గా ఉన్నారు, అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ట్రస్టు బోర్డు సభ్యుడిగా 2024 అక్టోబర్ 30న నియమించబడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడు భగవద్గీతకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడగలరు. విశ్వహిందూ పరిషత్, ఆర్‌ఎస్‌ఎస్. ఈ దృశ్యాలు పై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు,ఆరోపణలు వినిపిస్తున్నాయి

# పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత

## పాల్గొన్న కిన్నెరసాని క్రీడా పాఠశాల విద్యార్థులు



నివాస్ న్యూస్ పాల్వంచ రూరల్

పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు జూ మీటింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా కిన్నెరసాని పోలీస్ స్టేషన్ పరిధిలోని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ ద్వారా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు,విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ పరికరాలపై అవగాహన కల్పించారు. అలాగే డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్లు,షీ టీం, సైబర్ క్రైమ్ పోలీసుల పనితీరు,భరోసా సెంటర్ ప్రాముఖ్యత,ఫింగర్ ప్రింట్స్,క్లూస్ టీం వంటి వాటిని గురించి విద్యార్థులకు పూర్తి వివరాలు అందించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నేరం జరిగినట్లయితే వెంటనే ఫిర్యాదు చేసే విధానాలను వివరించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పీ రెహమాన్ తెలిపారు. పోలీస్ అమరవీరులను స్మరించుకోవడం మనందరి భాద్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జి .సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందు, కానిస్టేబుల్స్ వేణు,మల్లయ్య, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ సేవలను ప్రశంసించిన బండారు దత్తాత్రేయ

## ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తానని హామీ



నివాస్ న్యూస్ చుంచు పల్లి

హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాలకు సుదీర్ఘకాలం గవర్నర్‌గా సేవలందించిన బండారు దత్తాత్రేయ, ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ పర్యావరణ పరిరక్షణకై చేస్తున్న సేవలను తన మొబైల్‌ఫోన్‌లో దాదాపు 25 నిమిషాలపాటు శ్రద్ధగా వీక్షించారనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశ్వామిత్ర చౌహాన్ చేస్తున్న పర్యావరణ సేవలు నిజంగా ప్రశంసనీయమైనవి. త్వరలోనే ఆయన చేస్తున్న పనులను ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లి, ఆయనను ప్రధాని ను కలిసేలా ఏర్పాట్లు చేస్తాను" అని తెలిపారు.

# మక్తల్ మండల కేంద్రంలో. గూడ్స్ బండి చక్రాల కింద పడి 18. గొర్రెలు మృతి.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ట్రైన్ కింద పడి 18.గొర్రెలు మృతి చెందిన సంఘటన మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్లపల్లి గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. మక్తల్ మండల పరిధిలోని గుర్లపల్లి గ్రామానికి చెందిన గొర్ల కాపరి యజమాని కుర్వ వెంకటప్ప చెప్పిన వివరాల ప్రకారం.. రైలు పట్టాల పక్క ఉన్న పొలంలో గొర్రెలు మేపుతుండగా గూడ్స్ బండి వస్తున్నది గమనించి ముందు ఉన్న గొర్రెల మందును పక్కకు తప్పిదామని ప్రయత్నిస్తుండగా.. తన వెంబడి ఉన్న గొర్రెలు హఠాత్తుగా రైలు పట్టాల పైకి వెళ్లాయి. అప్పుడే రాయచూర్ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న గూడ్స్ బండి చక్రాల కింద పడి నలిగి మృతి చెందాయి. ఒక్కొక్క గొర్రె పదివేల వరకు ధర ఉంటుందని బోరున విలపిస్తూ కాపరులైన తను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు ఈ విషయాన్ని మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్తానని వెంకటప్ప తెలిపారు.

# షేక్పేటలో.ఇంటర్నేషనల్ మోడరన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి.



నివాస్ న్యూస్ ప్రతినిధి.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో షేక్పేట డివిజన్ లో మత్స్యకార గంగపుత్ర ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి షేక్పేట గంగపుత్ర భవనంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఏఐసిసి ఇన్చార్జి విశ్వనాథన్, మంత్రులు వాకిటి శ్రీహరి,వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే రవీందర్,కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి తదితరులు పాల్గొన్నారు ఈ ఆత్మీయ సమ్మేళనంలో భారీగా పాల్గొన్న స్థానిక మహిళలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు షేక్పేటలో ఇంటర్నేషనల్ మోడరన్ ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి వాకిటి శ్రీహరి

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయ నాయకులు కాదు ప్రజా సేవకులు అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపేవారు ప్రజల సంక్షేమం కోసం రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు... మళ్లీ రేవంత్ రెడ్డి హయంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది అంతేకాకుండా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు 10ఏళ్లు అధికారంలో అన్న బి.ఆర్.ఎస్ పార్టీకి ప్రజల సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదు? షేక్పేట్ ఎందుకు గుర్తుకు రాలేదు? గంగపుత్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది రాజకీయ చరిత్రలో ఆయా సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి వారికి సంబంధించిన శాఖ కేటాయించలేదు మొదటిసారి కాంగ్రెస్ పార్టీ కేటాయించడం జరిగింది నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత మొదటి సంతకం మత్స్యకారులకు ప్రమాద బీమాపై చేశాను మత్స్య శాఖకు బడ్జెట్ పెంచాలని మొదటి క్యాబినెట్ లోనే నేను కోరగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించకుండా 123 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం జరిగింది గతంలో అరకొర బడ్జెట్ కేటాయించి అందులోనూ కొర్రీలు పెట్టి గంగపుత్రులు బాగుపడొద్దని దురాలోచనతో చేప పిల్లలను తక్కువగా విడుదల చేసేవారు కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 94 కోట్ల రూపాయలతో 84 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు రాష్ట్రంలో 26 వేల నీటి వనరుల్లో విడుదల చేయడం జరుగుతుంది దేశం మొత్తం తెలంగాణ చేపల రుచి నచ్చి ఇక్కడి సరఫరా అయ్యేలా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాము ఎన్ని కోట్లు ఖర్చు అయినా సరే షేక్పేట్ లో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలు కలిగిన ఫిష్ మార్కెట్ ఏర్పాటు చేస్తాం మన విలువైన ఓటు వృధా కావొద్దు...ప్రజల కోసం ఆలోచించే వాళ్లకు ఓటు వేయాలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి గెలిపించి అసెంబ్లీ కి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాడు రాహుల్ గాంధీ పాదయాత్ర సమయంలో ఈ దేశంలో వెనుబడిన వర్గాలు అసెంబ్లీ,పార్లమెంట్లో అడుగుపెట్టలేదని ఆలోచించి సామాజిక న్యాయం జరగాలంటే రిజర్వేషన్ పెంచాలని అన్నారు సామాజిక న్యాయంలో భాగంగానే నేను ఈరోజు ఎమ్మెల్యే అయ్యాను,మంత్రి అయ్యాను బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంది కాబట్టే బీసీ బిడ్డకు ఈరోజు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వడం జరిగింది బీసీల పట్ల ప్రేమ ఉందనే బి.ఆర్.ఎస్,బిజెపి కి జూబ్లీహిల్స్ టికెట్ ఎందుకు బీసీలకు ఇవ్వలేదు 10 ఏళ్లు మనల్ని మోసం చేసిన వారికి బుద్ధి చెప్పే అవకాశం వచ్చింది..ఓటుతో బి.ఆర్.ఎస్ పార్టీకి జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలి మంత్రి వివేక్ మంత్రి వాకిటి శ్రీహరి ప్రజల కోసం పరితపించే వ్యక్తి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు అనర్హులు నిబంధన ఎత్తివేశారంటే మంత్రి వాకిటి శ్రీహరి చొరువే బీసీ రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లిన వ్యక్తి వాకిటి శ్రీహరి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు కానీ ఆయన కోసం,కొడుకు కోసం,బిడ్డ కోసం 100 గదుల ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకున్నాడు పదేళ్లు ఏం చేశారని ఈరోజు బిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఓట్లు అడుగుతున్నారు? షేక్పేట్ ప్రజల సమస్యలు కాంగ్రెస్ పార్టీ తీరుస్తుంది కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలి.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ గర్జన సభ విజయవంతం కెవి నరసింహ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. బుధవారం ఉదయం 10 గంటలనుండి మక్తల్ రాయల్ ఫంక్షన్ హాల్ లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై "చలో బీసీల గర్జన సభ" విజయవంతం అయ్యింది కెవి నరసింహ అధ్యక్షతన జరిగిన చలో బీసీ గర్జన సభకు ముఖ్య అతితులుగా బీసీఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లదుర్గం సురేష్ హాజరువడం జరిగింది విశిష్ట అతితులుగా బానీషా నారాయణ మరియు బైరి శేఖర్ ఓయూ జేఏసీ ఇంట లెక్చువల్ ఫోరమ్ స్టేట్ కన్వినర్ మరియు అవ్వరు వేణు కుమార్ హాజరయ్యారు ఈ సభను ఉద్దేశించి అల్లదుర్గం సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిన, రాజ్యాంగంలో పేర్కొన్న సామాజిక, ఆర్థిక రాజకీయ సమానత్వం దేశ జనాభాలో సగభాగం పైగా ఉన్న 70 కోట్ల బీసీ ప్రజలకు అందని ఎండమావైపోయినది. గత ఏడు దశాబ్దాలుగా దేశంలో జరిగిన అన్ని రంగాలలోని అభివృద్ధికి నోచుకోక,బీసీ ప్రజల కులవృత్తులు నశించి, నిరుద్యోగంతో,పేదరికంలో మగ్గిపోతున్నారు, దేశాన్ని పాలించిన పార్టీలు బీసీ ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానె మిగిల్చబడ్డారు,ఈ దేశంలో బీసీ ప్రజలను అణచి వేసినంతగా ప్రపంచంలో ఏ జాతిని అణచివేయబడలేద భారత రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రకారం సామాజికంగా విద్యాపరంగా వెనకబడిన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో తగిన భాగస్వామ్యం కల్పించడానికి, ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి, రాజ్యాంగబద్ధంగా ఒక కమిషన్ నియమించవచ్చని పేర్కొన్నప్పటికీ పాలకవర్గాలు, తగిన చట్టబద్ధమైన చర్యలు చేపట్టలేదన్నారు బానిస నారాయణ మాట్లాడుతూ బీసీ ప్రజల సమగ్రాభివృద్ధి కోసం మొదటిసారి 1953 లో కాకా కాలేల్కర్ కమిషన్ను ఏర్పాటు చేసినప్పటికీ ఆ కమిషన్ యొక్క రిపోర్టును, పార్లమెంటులోకి కూడా రానీయలేదు, తర్వాత బీసీ ప్రజల కోసం ఏర్పాటు చేసిన 2వ కమిషన్ బీపీ మండల కమిషన్ 1979లో మొరార్జీ దేశాయ్ జనతా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది, బీపీ మండల కమిషన్ బిసి ప్రజల సముద్రాభివృద్ధి కోసం 40 సిఫారసులు చేయడం జరిగింది, ఈ యొక్క 40 సిఫారసులలో ఒకే ఒక్క సిఫారసు అమలు చేయడానికి జనతా దళ్,వీపీ సింగ్ ప్రభుత్వం ప్రకటన చేయగానే ప్రభుత్వాన్ని కూల్చివేశారు అన్నారు శేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ వాగ్దానం ప్రకారంగా బీసీ ప్రజలకు విద్య,ఉద్యోగాలలో స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్స్ కల్పించడానికి తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అఖిలపక్ష పార్టీల డెలిగేషన్ ను ప్రధానమంత్రి దగ్గరికి తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య చంద్ర మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్స్ కు ప్రధాన అడ్డంకిగా ఉన్న 50%రిజర్వేషన్ పరిమితిని అధికమించడానికి బీసీల కోసం రాజ్యాంగ సవరణతో చేసిన చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చవలసిందిగా రాజకీయ ఒత్తిడి తేవాలి.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీల ఎంపీలు ముఖ్యంగా బిజెపి ఎంపీలు దేశంలోని అన్ని పార్టీల ఓబీసీ ఎంపీల మద్దతును కూడ గట్టాలి.కాంగ్రెస్ ప్రభుత్వం,కోర్టులతో కాలయాపన తగదు,రాజ్యాంగ సవరణ, రాజకీయ వ్యవహారంతో కూడుకున్నదికావున, తమిళనాడు రాష్ట్రంలో మాదిరి,బీసీల 50%రిజర్వేషన్, మొత్తం 69% రిజర్వేషన్ అన్ని పార్టీల ఐక్యతతో ఎలా సాధించారో అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది 75 ఏళ్లలో భారత రాజ్యాంగానికి 106 సార్లు రాజ్యాంగ సవరణలు చేసి నూతన చట్టాలను చేయడం జరిగింది,దేశంలో సగభాగం కలిగిన 70 కోట్ల బీసీ ప్రజలకు ఒక్క రాజ్యాంగ సవరణ చేయలేరా. బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు. కె. రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూబీసీలు రాజకీయ శక్తిగా ఎదగనంత కాలం అడుక్కునే ఉద్యమాలు దశాబ్దాలుగా కొనసాగుతూఉంటావి, బీసీలు ఓటు బ్యాంక్ గానే మిగిలిపోతారు అన్నారు. ఈ సభకు కార్యనిర్వాకులు ఓబ్లాపూర్ కె.తిమ్మప్ప ఉజ్జెల్లి కాలభందా బస్వారాజ్ బిస్వర్ లొట్టి శివప్రసాద్ కొత్తపల్లి కుమ్మరి ఆంజనేయులు హిందూపూర్ ఆంజనేయులు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రామాంజనేయులు గౌడ్ రాష్ట్ర కోశాధికారి. రంగప్ప యాదవ్ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జుట్ల నరేందర్ ఆంజనేయులు మగనూరు అశోక్ రజక సంగం మగనూరు మండలం అధ్యక్షులు బలప్ప గుడిగండ్ల గ్రామం సిపి నరేంద్ర రజక సంగం జిల్లా అధ్యక్షులు పందు గుండెబాల్లూరు విజయ్ గౌడ్ ముదమాల్ అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు రాము మహాత్మా జ్యోతి భా పూలె వారధి కమిటీ మెంబెర్ బంగి రాకేష్ టిఎంఆర్పిఎస్. వెంకటేష్ మహబూబ్ నగర్ బీసీ ఐక్య వేదిక ఉపాధ్యక్షులు రాజు మక్తల్ అసెంబ్లీ పరిధిలో వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన బీసీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిఎం మాటలకు భిన్నంగా క్షేత్రస్థాయి పరిస్థితి

తెనాలిరూరల్, కొల్లిపర, పల్నాడు జిల్లా : మొంథా తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలంచేసి దెబ్బతిన్న పంటలను సత్వరమే నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. తెనాలి డివిజన్ పరిధిలోని బుర్రిపాలెం, కొల్లిపర, దావులూరు, జముడుపాడు గ్రామాల్లో, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని యలమంద, చిన్న తురకపాలెం, చింతలపాలెం, గోనెపూడి గ్రామాల్లో దెబ్బతిన్న పైర్లను రైతు, కౌలుసంఘం నాయకులు గురువారం పరిశీలించారు. అనంతరం తెనాలిలోని సిఐటియు కార్యాలయంలో విలేకర్లతో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పొలాలను అధికారులు పరిశీలిస్తారని సిఎం చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదన్నారు. ఇప్పటి వరకు ఎక్కడైనా నమోదు చేశారా? అని ప్రశ్నించారు. పైగా నమోదు చేయాలనే ఆదేశాలు తమకు ఉన్నతాధికా రుల నుండి రాలేదంటూ దావులూరు వీఆర్వో, సచివాలయ, వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, పంట నష్టాన్ని తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎకరా వరికి రూ.25 వేలు, అరటి, పసుపు, క్యాలీఫ్లవర్, తదితర వాణిజ్య పంటలకు రూ.50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. గతంలో రైతులకు ఉపయుక్తంగా ఉన్న పంటల బీమా విధానాన్ని కూటమి ప్రభుత్వం మార్చిందని, రైతుల భాగస్వామ్యం పేరుతో ఉచిత పంటల బీమాకు రైతుల్ని దూరం చేసిందని విమర్శించారు.

# తిరువూరు ఇండియన్ గ్యాస్ రఘు ఏజెన్సీ - డెలివరీ బాయ్ ల చేతివాటం - ఏజెన్సీ యాజమాన్యం ఏం చేస్తుంది?

ఓటిపి చెప్పించుకొని గ్యాస్ సిలిండర్ ఇవ్వకుండా చెక్ చేసిన డెలివరీ బాయ్ శ్రీను!
చేతివాటం చూపిస్తున్న డెలివర్ బాయిలపై విసిగిపోయి!
రిసిప్ట్ పై ఎంతుంటే అంతే ఇస్తా లేకుంటే మీరెంత అంటే అంత ఇస్తా రిసిప్ట్ వెనకమాల రాయండి!
అనగానే బెదిరింపులకు పాల్పడిన గ్యాస్ డెలివరీ బాయ్ శ్రీను పై చర్యలు తీసుకోవాలి!
తిరువూరు నియోజకవర్గంలో కష్టమర్లు వద్ద నుండి చేతివాటం చూపిస్తున్న!
గ్యాస్ డెలివరీ బాయ్ లపై గ్యాస్ ఏజెన్సీ యజమాన్యం చర్యలు తీసుకోవాలి !
ప్రతిపక్ష-ప్రజాపక్ష నేత-మెహర్ బాబా!



తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా నివాస్ న్యూస్:అక్టోబర్,31 తిరువూరు బైపాస్ రోడ్ లో గల ఇండియన్ గ్యాస్ శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్లు డెలివరీ బాయ్ లు గ్యాస్ బుకింగ్ దారుల వద్ద నుండి చేతివాటం చూపిస్తున్నారని తిరువూరు నియోజవర్గ ప్రతిపక్ష-ప్రజాపక్ష నేత-మెహర్ బాబా ఆరోపించారు. 23/10/2025- న బుక్ చేసిన గ్యాస్ సిలిండర్ను 30.వ తేదీ మధ్యాహ్నం అది కూడా ఇన్ఫర్మేషన్ అడిగి వచ్చిందా అని అడిగితే కానీ సమాధానం చెప్పని డెలివర్ బాయ్. గ్యాస్ బుక్ చేసిన దగ్గర నుంచి పలుమార్లు ఫోన్ చేసిన గ్యాస్ బుకింగ్ కార్యాలయ కౌంటర్లో ఉండవలసిన వారు ఉండకుండా ఎవరో స్టాపు ఎవరో ఒకరు ఫోన్ ఎత్తి కస్టమర్లకు ఇబ్బందికరంగా సమాధానం చెబుతున్నారని మెహర్ బాబా ఆరోపించారు. గ్యాస్ డెలివరీ స్లిప్ పై 884 ఉండటంతో ఆ స్లిప్ మీద ఉండా అమౌంట్ ని ఇస్తానని చెప్పగా లేదు ఎగస్ట్రా చార్జి ఇవ్వాలని డెలివరీ బాయ్ డిమాండ్ చేసిన నేపథ్యంలో బీరు ఎంత అడిగినా ఇస్తాను కానీ ఆ స్లిప్పు వెనకమాల మీరు తీసుకున్న అమౌంటును రాయమని మెహర్ బాబా తెలపగా. సరే వద్దు మీరు ఎంత ఇస్తే అంత ఇవ్వండి అని దురుసు ప్రవర్తనతో బెదిరింపులకు పాల్పడుతూ చలానా మీద ఉన్న రేపు నేను ఏం చేయాలో అదే చేస్తాను అంటూ బెదిరింపులకు పాల్పడిన డెలివరీ బాయ్ రాము.

గతంలో కూడా ఉన్న డెలివరీ బాయ్ శ్రీను ఇదే గ్యాస్ సిలిండర్ బాధితులకు దగ్గర వారికి బుకింగ్ అయిన సిలిండర్ ఇవ్వకుండా ఓటిపి చెప్పించుకొని వేరే వారికి గ్యాస్ సిలిండర్ను అమ్ముకున్న సందర్భాలు లేకపోలేదు అని చిల్లరు 50 రూపాయల 70 రూపాయలు ఇవ్వాల్సి వచ్చినా గాని ఇస్తామని చెప్పి ఇవ్వకుండా చేతివాటం చూపిస్తున్న ఈ డెలివరీ బాయ్ నుండి గ్యాస్ వినియోగదారులకు విముక్తి కల్పించాలని మెహర్ బాబా ఆరోపించారు. ఇప్పుడు కూడా గ్యాస్ డెలివరీ రిసిప్ట్ పై 884.రూపాయలు ఉంటే ఎగస్ట్రా డబ్బులను అడిగి ఇవ్వకపోతే ఏం చేయాలో అదే చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్న ఈ గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్ శ్రీను యజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజాపక్ష నేత మెహర్ బాబా తెలిపారు.

# జూబ్లీ హిల్స్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్సీ దండే విఠల్



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఎర్రగడ్డ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకై తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి ప్రచారం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ గలి

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని, నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కిడ్నాపర్ రోహిత్ ఎన్కౌంటర్

## ఆర్‌ఏ స్టూడియోలో పిల్లలను బంధించిన నిందితుడు ఎన్కౌంటర్లో మృతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30



ముంబైలోని పోవై ప్రాంతంలోని ఆర్‌ఏ స్టూడియోలో 20 మంది పిల్లలను బందీలుగా ఉంచిన నిందితుడు రోహిత్ ఆర్య పోలీసు ఎన్ కౌంటర్లో మరణించాడు. పిల్లలందరినీ సురక్షితంగా రక్షించారు. పోలీసులు వారిని ఒక్కొక్కరిగా భవనం నుండి కిందకు తీసుకువచ్చారు. గురువారం (అక్టోబర్ 30), రోహిత్ ఆర్య ఆడిషన్ల కోసం వచ్చిన 100 మంది పిల్లలలో 17 మందిని స్టూడియో లోపల బందీలుగా తీసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత అతను ఈ సంఘటనను వివరిస్తూ ఒక వీడియోను విడుదల చేశాడు. ముంబైలోని పోవైలో 17 మంది పిల్లలను బందీలుగా ఉంచిన రోహిత్ ఆర్య చికిత్స పొందుతూ మరణించాడు. పిల్లలను రక్షించేందుకు వెళ్లిన పోలీసులపై రోహిత్ కాల్పులు జరిపాడు. పోలీసులు తిరిగి ఎదురు కాల్పులు జరపడంతో నిందితుడు గాయపడ్డాడు. పోలీసులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతూ అతను మరణించాడని పోలీసులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ముంబైలోని పోవై ప్రాంతంలోని ఎల్ అండ్ టి భవనం సమీపంలోని ఆర్‌ఏ స్టూడియోలో గంటకు పైగా నాటకీయ పరిస్థితి నెలకొంది. 15 ఏళ్ల వయసున్న అబ్బాయిలు, అమ్మాయిలను ఆడిషన్ కోసం పిలిచారు. ఆ తర్వాత వారి బందీలుగా తీసుకున్న రోహిత్ ఆర్య బెదిరింపులకు పాల్పడ్డాడు. అంతేకాదు సోషల్ మీడియాలో ఒక వీడియోను విడుదల చేశాడు. తాను కొంతమందితో మాట్లాడాలని, వారిని ప్రశ్నలు అడగాలని కోరుకుంటున్నానని, తనకు డబ్బు అవసరం లేదని పేర్కొన్నాడు. అలా చేయడానికి అనుమతి లేకపోతే స్టూడియోను తగలబెడతానని ఆర్య బెదిరించాడని పోలీసులు తెలిపారు.

# ఏసీబీకి పట్టుబడ్డ టిఎస్ ట్రాన్స్కో డి ఈ



మెదక్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 30

మెదక్ జిల్లా ట్రాన్స్కో కార్యాలయంలో సంగారెడ్డి ఏసీబీ అధికారులు రైడ్ చేయగా డి ఈ.మహమ్మద్ షరీఫ్ ఖాన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. పాపన్నపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన వ్యక్తి కొత్త పౌల్ట్రీ ఫారం ఏర్పాటు చేసుకొనుగా అందుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చుటకు డి ఈ ?40 వేల రూపాయలు డిమాండ్ చేయగా 30వేల ఇచ్చుటకు ఒప్పందం కుదిరినది. ముందుగా తొమ్మిది వేలు చెల్లించినారు.ఈరోజు 21 వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు

# శ్రీశైలంలో ఉండిపోయిన భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తుంది దేవస్థానం



శ్రీశైలం నివాస్ న్యూస్ అక్టోబర్ 30

మొంథా తుఫాన్ కారణంగా పడిన భారీ వర్షాలకు రోడ్లు దెబ్బ తిని శ్రీశైలానికి వచ్చే వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఈ నేపథ్యంలో శ్రీశైలంలోనే ఉండిపోయిన భక్తులకు అన్నప్రసాదాలను శ్రీశైలం దేవస్థానం అందిస్తోంది.

# వరద ఉధృతికి బైక్‌తో సహా కొట్టుకుపోయిన యువతీ యువకుడు

జనగాం జిల్లా నివాస్ న్యూస్



అక్టోబర్ 30చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడ్డ యువకుడు.. గల్లంతైన యువతి జనగామ జిల్లా తిమ్మంపేట మండలం బోళ్లమత్తిడి వద్ద స్టేషన్ ఘనపూర్ - జాఫర్‌ఘడ్ రహదారిపై వరద ప్రవాహానికి బైక్‌తో సహా కొట్టుకుపోయిన శివకుమార్, శ్రావ్య అనే యువతీ యువకుడు చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడ్డ శివకుమార్, కొట్టుకుపోయిన శ్రావ్య గల్లంతైన యువతి కోసం గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

# ముంబైకి బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30

బేగంపేట విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరిన సీఎం రేవంత్ రెడ్డి. మాజీ కేంద్ర మంత్రి సుశీల్ కుమార్ శిండే మనవరాలు పెళ్లికి హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి.

# ప్రపంచ వ్యాప్తంగా దేశ కీర్తిని చాటి చెప్పిన క్రీడాకారుల్లో అజారుద్దీన్ ఒకరు



హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30

దేశ క్రికెట్ జట్టుకు సుదీర్ఘ కాలం కెప్టెన్ గా వ్యవహరించిన అజారుద్దీన్ దేశానికి ఎంతో సేవ చేశారు. మహమ్మద్ అజారుద్దీన్ ని మంత్రి వర్గంలోకి తీసుకోకుండా బీజేపీ కుట్రలు చేస్తోంది. విఖ్యాత క్రీడాకారుడికి అవకాశం అందిస్తుంటే బీజేపీ అడ్డుకుంటోంది. అజారుద్దీన్ పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్ర చేస్తున్నాయి...

# చెరువుల్లా పొలాలు

యంత్రాంగం : మొంథా తుపాను నష్టాలను చూసి రైతుల గుండె చెరువవుతోంది. ముఖ్యంగా వరి, ఉద్యాన పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. కొన్ని ప్రాంతాల్లో పొలాల్లో రెండు నుంచి మూడు అడుగుల మేరకు వరద నీరు చేరడంతో చెరువులను తలపిస్తోంది. దీంతో, రైతులు తీవ్రంగా కలత చెందుతున్నారు. ఈ నీటిని బయటకు పంపేందుకు ప్రయాస పడాల్సి వస్తోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వరికి అత్యధికంగా నష్టం జరిగింది.నదుల్లోనూ, వాగుల్లోనూ వరద నీటి ఉధృతి కొనసాగుతోంది. పలు గ్రామాలు ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి. కృష్ణా నదికి వరద పోటెత్తడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విశాఖ జిల్లాలో శారదా నదికి గండిపడింది. పంట, ఆస్తిల లెక్కింపులో ప్రభుత్వ యంత్రాంగం ఉంది.



# ఏపీ రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్!

**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

మొంథా తుపాను ఏపీలో విధ్వంసం సృష్టించింది. భారీగానే నష్టం మిగిల్చింది. మొంథా తుపాను మిగిల్చిన నష్టంపై ఏపీ సర్కార్ ప్రాథమిక అంచనా వేసింది. ప్రాథమిక నష్టం అంచనా దాదాపు రూ.5, 265 కోట్లుగా తేల్చామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్ అండ్ బీకి రూ.2,079 కోట్ల నష్టం జరిగిందన్నారు. ఆక్వా రంగంలో రూ.1,270 కోట్ల నష్టం వాటిల్లిందన్నా రు. ఇక వ్యవసాయ రంగంలో రూ.829 కోట్లు, మున్సిపల్ శాఖలో 109 కోట్లు, సెరికల్చర్ రంగంలో రూ.65 కోట్ల నష్టం జరిగిందన్నారు. హార్టికల్చర్ రంగంలో రూ.39 కోట్ల నష్టం జరగ్గా.. పశుసంవర్ధక శాఖలో రూ.71 లక్షల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేసింది ప్రభుత్వం. తుపాను వల్ల 120 పశువులు చనిపోయాయి. కాగా, తుపాను వల్ల మనుషులు ఎవరూ చనిపోలేదని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో తుపాను నష్టాన్ని తగ్గించా మని సీఎం చంద్రబాబు చెప్పారు. శాటిలైట్ ఇమేజ్ ల ద్వారా తుపాను పరిస్థితిని అంచనా వేశామన్నారు. మొంథా తుఫాన్ బీభత్సాన్ని ముందుగానే అంచనా వేసి నష్ట నివారణ చేయగలిగా మన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, గ్రామ స్థాయి వరకు వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. తుపాను వల్ల మారుతున్న పరిణామాలకు తగ్గట్లుగా నిర్ణయాలు తీసుకున్నా మని వెల్లడించారు. హుద్ హుద్ తుపానుతో విశాఖ అతలాకుతలమైం దని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. వారం రోజుల్లోనే పరిస్థితులను చక్కదిద్దామన్నారు. తిత్లీ తుపాను సమయంలోనూ సమర్థంగా పని చేశామన్నా రు. బుడమేరు వరదను ఎదుర్కొన్నామన్నారు. విపత్తు సమయాల్లో టెక్నాలజీని సమర్థంగా వాడుతున్నామన్నారు. మొంథా తుపాను దాగుడుమూతలు ఆడిందని సీఎం చంద్రబాబు అన్నారు.



## తుపానుపై కేంద్రానికి త్వరలో నివేదిక

అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి : మొంథా తుపాను నష్టంపై నివేదిక తయారు చేసి కేంద్రానికి పంపుతామని, అవసరం మేరకు కేంద్ర సాయం కోరతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో తుపాను నష్టాన్ని గణనీయంగా నివారించగలిగామని చెప్పారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలో గురువారం ఆయన పర్యటించారు. ముందుగా మండల కేంద్రమైన కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని కృష్ణాపురం ఆర్‌సిఎం చర్చి వద్ద దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించారు.

# తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్ల తో సీఎం రేవంత్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

తెలంగాణ లో ధాన్యం సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారులకు సూచించారు ప్రతి ఒక్కరూ ఫీల్డ్ లో ఉండవలసిందే రిపోర్టు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి అంటూ ఆదేశాలు జారీ చేశారు.మొంథా తుఫాన్ నేపథ్యం లో సీఎం రేవంత్ రెడ్డి, ఈ రోజు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

16 జిల్లాలపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమం లో ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికీ ఇది వరి కోతల కాలం%ౌ% అనుకోని ఉపద్రవం రైతులకు ఆవేదన మిగులుస్తోంద న్నారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అందరి సెలవులు రద్దు చేసి క్షేత్రస్థాయిలో పర్యటించేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశా లు ఇచ్చారు. ఈదురు గాలులతో విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్లపై బ్రిడ్జిలు, లో లెవల్ కాజ్ వే ల వద్ద, దెబ్బతిన్న రోడ్ల వద్ద ట్రాఫిక్ ను డైవర్ట్ చేయాలన్నారు.

ప్రజలు అవసరమైతే తప్ప రోడ్లపైకి రాకుండా అవగాహన కల్పించాలి. అవసరమైనచోట అత్యవసర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. వరంగల్ లో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలన్నరు.

24 గంటలు ఎప్పటిక ప్పుడు పరిస్థితులను సమీక్షించాలి. అధికారుల తో సమన్వయం చేసుకుని ఉమ్మడి జిల్లాల మంత్రులు కలెక్టర్లను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటిక ప్పుడు సమాచారాన్ని సంబంధిత జిల్లా ఇంచార్జ్ మంత్రికి తెలపాలన్నారు.

వాగులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో స్థానిక ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని



సూచించారు.ప్రాజెక్టుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలి. ప్రాణనష్టం, పశు నష్టం, పంట నష్టం జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ఏ ఒక్కరి ప్రాణాలకు నష్టం జరగడానికి వీల్లేదన్నారు.

వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ఇవాళ్టి వరంగల్ ఆకస్మిక పర్యటన వాయిదా వేసుకున్నానన్న రేవంత్ రెడ్డి రేపు వరంగల్, హుస్నాబాద్ ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహిస్తాన న్నారు. తుఫాను ప్రభావిత జిల్లా ఇంచార్జ్ మంత్రులు క్షేత్రస్థాయిలో అందుబాటు లో ఉండాలన్నారు.

క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ప్రయత్నం చేయా లని సూచించారు.ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు నూతన సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్య కాంత్ నియమితులయ్యారు. కేంద్ర న్యాయశాఖ నియామక ఉత్తర్వులు వెలువరించింది. నవంబర్ 24న ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్య కాంత్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఫిబ్రవరి 9, 2027 వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్య కాంత్ కొనసాగనున్నారు.

# సైనిక్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

సైనిక్ స్కూళ్లలో 6వ, 9వ తరగతిలో 2026-27 విద్యా సంవత్సరానికిగాను ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును పొడిగించారు. ఇవాళ్టితో ముగియనున్న గడువును నవంబర్ 9వ తేదీ వరకు పెంచారు. ఫీజు చెల్లింపునకు నవంబర్ 10 వరకు, తప్పుల సవరణకు 12-14 తేదీల్లో అవకాశం కల్పించారు. అర్హత పరీక్ష వచ్చే ఏడాది జనవరి 18న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించనుంది

# "జూబ్లీహిల్స్ జోష్ - నవీన్ యాదవ్ నామమే ప్రజల నినాదం!"

## (ప్రజల ఆశల తీరం వైపు హస్తం ఎగురే క్షణం)

### ప్రత్యేక కథనం: చుంచు కుమార్
### అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 30:**

జూబ్లీహిల్స్ వీధుల్లో ఒకే నినాదం ప్రతిధ్వనిస్తోంది ං

"నవీన్ యాదవ్ గెలుస్తాడు... జూబ్లీహిల్స్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాడు!" అని సంకల్పంతో

ప్రజలు కులం మతం వర్గం అనే రేఖల్ని చెరిపేసి, ఒకే స్వరం, ఒకే లక్ష్యం వైపు అడుగులు వేస్తున్నారు.

అదీ ං నవీన్ యాదవ్ విజయపథం!

ప్రజల విశ్వాసం ං నవీన్ యాదవ్లో అభివృద్ధి ప్రతిబింబం

జూబ్లీహిల్స్ నడిబొడ్డున, ప్రతి వీధిలోనూ ఒకే చర్చ ං

"నవీన్ వస్తే మార్పు వస్తుంది!"

అనేక సంవత్సరాలుగా ప్రజల మధ్య నడిచిన, వారి కష్టాల్ని అర్థం చేసుకున్న నాయకుడిగా శ్రీశైలం యాదవ్ తనయుడు నవీన్ యాదవ్ పేరు ప్రజల హృదయాల్లో చెరగని అక్షరాలుగా నిలిచిపోయింది.

సామాన్య ప్రజలతో కలిసి నడచిన అడుగు,

సేవతో సాగిన ప్రయాణం ං

అదే ఆయన గెలుపు గమ్యం.

ప్రజాసంఘాల ఏకతాటిపై కదలిక

జూబ్లీహిల్స్‌లో ఉన్న అన్ని ప్రజాసంఘాలు, సేవా సంస్థలు, యూత్ గ్రూపులు ං ఒక్క గమ్యం వైపు కేంద్రీకృతమయ్యాయి.

వారు చెబుతున్న సందేశం స్పష్టంగా ఉంది ං

"నవీన్ యాదవ్ గెలిపించాలి, జూబ్లీహిల్స్ నిలబెట్టాలి."

ప్రజలు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, యూత్ ං అందరూ

హస్తానికి బలం చేకూర్చే శక్తులుగా మారారు.

వేమనవాక్యాల స్ఫూర్తి ං సత్యమే గెలుపు

"పనిమనసు నీవు మంచిదైతే పాపమేది యుందురా?"

నవీన్ యాదవ్ ఆ సత్యాన్ని జీవనవాక్యంగా తీసుకున్నారు.

అభివృద్ధి కోసం, ప్రజల కోసం, దళిత - బహుజన సమానత్వం కోసం ఆయన కృషి చేస్తున్నారు.

ఈ న్యాయబద్ధమైన ప్రయత్నమే ఆయనను గెలుపు వైపు నడిపిస్తోంది.

"మానవుడా! నీ పాదయాత్రే చరిత్రవృత్తాంతం..."

నవీన్ యాదవ్ అడుగులు అదే చరిత్ర వ్రాయడానికి సిద్ధంగా ఉన్నాయి.

అవును ං ఈ యాత్ర కేవలం ఎన్నికల కోసం కాదు,

ఇది సమానత్వ రాజ్యానికి విత్తనమయ్యే యాత్ర.

ప్రజల నినాదం ං బలమే బలంగా మారిన క్షణం

ప్రజల ఉత్సాహం చూసి తెలుస్తోంది ං

ఎంత బలమైన ప్రత్యర్థి వచ్చినా,

నవీన్ యాదవ్ ప్రజాబలం ముందు నిలబడలేరు.

జూబ్లీహిల్స్‌లో ప్రతి హృదయం "హస్తం" వైపు మొగ్గుతోంది.

ప్రజలు చెబుతున్నారు ං

"ఇది గెలుపు కోసం కాదు, న్యాయం కోసం ఓటు!"

ఒక బీసీ బిడ్డకు, ఒక దళిత బహుజన నాయకుడికి సత్కారం కావాలి

జూబ్లీహిల్స్ నుండి లేచే ఈ గళం తెలంగాణ మొత్తానికి పాఠం చెబుతోంది ං

బీసీ, దళిత, బహుజన వర్గాలకు నిజమైన స్థానం ఇవ్వాలి.

నవీన్ యాదవ్ గెలిస్తే, అది కేవలం ఒక సీటు గెలుపు కాదు ං

అది సమానత్వానికి ఓ ప్రతిజ్ఞ, ప్రజాస్వామ్యానికి ఓ పునరుజ్జీవనం.

కాంగ్రెస్ జెండా రెపరెపలతో ං హస్తం గగనాన్ని తాకనుంది

జూబ్లీహిల్స్ ప్రజలు నమ్ముతున్నారు ං

హస్తం గగనాన్ని తాకుతుంది!

నవీన్ యాదవ్ గెలుపు కాంగ్రెస్ పార్టీకి ఉత్సాహాన్నిస్తుంది,

తెలంగాణ రాజకీయాల్లో కొత్త చైతన్యం నింపుతుంది.

ఈ గెలుపు జూబ్లీహిల్స్ మాత్రమే కాదు ං

ప్రజల మనసుల గెలుపు.

గెలుపే గమ్యం కాదు ං ప్రజల భవిష్యత్తే గమ్యం

నవీన్ యాదవ్ గెలిస్తే, అది ఒక వ్యక్తి గెలుపు కాదు ං



అది జూబ్లీహిల్స్ ప్రజల ఆశల విజయ ఘడియ.

ప్రజలు ఇప్పుడు స్పష్టంగా చెబుతున్నారు:

"జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే ං నవీన్ యాదవ్ రావాలి!"

చుంచు కుమార్ అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు "ప్రజల విశ్వాసమే నాయకుడి శక్తి ං ఆ విశ్వాసానికి ప్రతిరూపం నవీన్ యాదవ్."

# ఓయో సంచలన నిర్ణయం ఇకనుంచి పెళ్లి కాని జంటలకు రూమ్స్ ఇవ్వము




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

ఇక పై పెళ్లి కాని జంటలకు రూమ్స్ బుకింగ్స్ లేదంటూ తేల్చిచెప్పిన ఓయో ఈమేరకు చెక్ ఇన్ పాలసీలో కీలక మార్పులు తీసుకొచ్చింది ఇకపై పెళ్లి కాని యువతీ, యువకులు ఓయో రూమ్స్ లో చెక్ ఇన్ చేసేటప్పుడు వారి రిలేషన్షిప్‌కు సంబంధించిన చెల్లుబాటు అయ్యే ఐడి ప్రూఫ్స్ అడగనుంది సరైన ఐడి ప్రూఫ్ లేకపోతే బుకింగ్స్‌ను తిరస్కరించే అధికారాన్ని పార్టనర్ హొటల్స్‌కు ఇస్తున్నట్లు ఓయో చెప్పుకొచ్చింది మొదటగా మీరట్‌లోని ఓయో భాగస్వామి హొటల్స్‌లో చెక్ ఇన్ పాలసీని ప్రారంభించింది అక్కడ నుంచి వచ్చే గ్రౌండ్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా కంపెనీ ఈ కొత్త రూల్‌ని మరిన్ని నగరాలలో అమలు చేయనుంది

# నవంబర్ 1 నుంచి అమల్లోకి కొత్త రూల్స్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 30**

ఆధార్ సంస్థ నవంబర్ 1 నుంచి కొన్ని కొత్త రూల్స్ అమలు చేయనుంది. ఇందులో భాగంగా ఇంటి నుంచే ఆధార్ కార్డుకు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసుకోవచ్చు. ఆధార్ సెంటర్ల వద్ద గంటల తరబడి క్యూలో నిల్చొనే పని లేకుండా ఆధార్ అప్డేట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మీ పేరు, చిరునామా, పుట్టిన తేదీ లేదా మొబైల్ నంబర్.. ఇలా ప్రతిదీ ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసుకోవచ్చు. దీంతోపాటు మరికొన్ని కొత్త రూల్స్...

గవర్నమెంట్ ఐడీ ఉపయోగించి..

ఆధార్ లో ఏవైనా కరెక్షన్స్ చేసుకోవాలంటే.. దానికోసం మీరు ఆధార్ సేవా కేంద్రానికి వెళ్లాల్సి ఉండేది. ఇప్పుడు, మొత్తం ప్రక్రియ ను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. కార్డుదారులు తమ వివరాలు మార్చుకోవడం కోసం ప్రభుత్వ గుర్తింపు కార్డులను ఉపయోగించా ల్సి ఉంటుంది. పాన్ కార్డ్, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రేషన్ కార్డ్, జనన ధృవీకరణ పత్రం వంటి అధికారిక ప్రభుత్వ పత్రాలు సాయంతో మీరు మీ ఆధార్ వివరాలను అప్ డేట్ చేసుకోవచ్చు. అలాగే అప్ డేట్ ఛార్జీలు కూడా కొన్ని మారనున్నాయి..

పేరు, చిరునామా లేదా మొబైల్ నంబర్ అప్ డేట్ కి రూ. 75 రుసుం చెల్లించి సేవలను వినియోగించుకో వచ్చు..నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరూ తమ పాన్ కార్డుని ఆధార్ కార్డుతో లింక్ చేయాలి. ఈ ప్రాసెస్ డిసెంబర్ 31, 2025 కల్లా పూర్తి చేయాలి. ఒకవేళ లింక్




చేయకపోతే జనవరి 1, 2026 నుండి పాన్ కార్డ్ చెల్లదు.

ఈజీ కేవైసీ!

నవంబర్ 1 నుంచి కేవైసీ ప్రాసెస్ చాలా ఈజీ అవ్వనుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు కెవైసీ(%ఖ్జ%) చేయడానికి ఇక నుంచి ఆధార్ నెంబర్ సరిపోతుంది. ఆధార్ నెంబర్ ఉపయోగించి ఓటీపీ ద్వారా ధృవీకరించి కెవైసీ పూర్తి చేయొచ్చు. అలాగే వీడియో కన్ఫర్మేషన్ లేదా ఫేస్ టు ఫేస్ వెరిఫికేషన్ ద్వారా కూడా కేవైసీ పూర్తి చేయొచ్చు.

